


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

శనివారం| 06 డిసెంబరు 2025

పేజీలు 8


# ఉత్సాహంగా మెగా పేరెంట్స్ మీటింగ్

- హాజరైన ఐదుగురు ఎమ్మెల్యేలు
- కల్లూరు జడ్పీ హైస్కూల్‌లో కలెక్టర్ సిరి
- 1,45.000 మంది తల్లిదండ్రులు హాజరు
- రూ.56 లక్షల ఖర్చు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** పేరెంట్స్ మీటింగ్ 3.0 ఉత్సాహంగా పూర్తయింది. జిల్లాలోని 1445 పాఠశాలలకు గాను 1444 పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యారంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించేందుకు ఈ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 56 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. చదువుకున్న ప్రాధాన్యతను తల్లిదండ్రులకు వివరించడం, బడి బయట పిల్లలను బడిలోకి ఆకర్శిం చడం లక్ష్యంగా ఈ కార్యక్రమ నిర్వహణ సాగింది. కార్యక్రమంలో 1,45, 812 మంది తల్లిదండ్రులు హాజరు కాగా, ఇందులో మహిళలు 78,457 మంది కాగా, 67,355 మంది పురుషులు పాల్గొన్నారు. అత్యధికంగా కర్నూలు నగరంలో 47,174 మంది హాజరు కాగా, ఆదోనిలో 45,688 మంది, అత్యల్పంగా గూడూరు మండలంలో 7,661 మంది పాల్గొన్నారు. కోడుమూరు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం ఎమ్మెల్యేలు దస్తగిరి, కెఇశ్యాంబాబు,పార్థసారధి, జయనాగేశ్వరరెడ్డి, బాల నాగిరెడ్డి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి కల్లూరు జిల్లాపరిషత హైస్కూల్‌లో పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. ఆమెతో పాటు జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్యూల్‌పాల్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. 10,325 మంది ఉపాధ్యాయులు, 2,10,755 మంది విద్యార్థులు మెగా పేరెంట్స్ మీటింగ్‌లో పాల్గొన్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్యామ్యూల్‌పాల్ తెలిపారు. 1751 మంది జిల్లా అధికారులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయనచెప్పారు. జాయింట్ కలెక్టర్ నూరుల్‌కమర్ వెల్దుర్తిలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన అక్కడ ఉపాధ్యాయుడిగా మారిపోయి విద్యార్థులను ప్రశ్నిస్తూ వారితో కలిసిపోయారు. మధ్యాహ్నం పిల్లలతో కలిసి భోజనం చేశారు.

### తల్లిదండ్రుల సహకారంతోనే

## విద్యార్థుల భవిష్యత్తు

- రాష్ట్ర న్యాయ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** పిల్లల బంగారు భవిష్యత్తు కోసం పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు-తల్లిదండ్రులు సమన్వయంతో కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు.

మిగతా 2లో



చాపిరేవుల గ్రామంలో విద్యార్థుల ప్రతిభ కార్డులను పరిశీలిస్తున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

### ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల

## ఆశయాల మేరకు ప్రవర్తించాలి

- రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి బిసి.జనార్ధన్‌రెడ్డి

**అవుకుమేజర్,న్యూస్:** ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు తమ మీద పెట్టుకున్న ఆశలకు ఆశయాలకు అనుగుణంగా వ్యవహరించి వారితోపాటు వారు చదువుకున్న పాఠశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకొని రావాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. పిటిఎం 3.0 అవుకు బాలుర , బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిటిఎం 3.0 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం విద్యారంగంలో విప్తవాత్మకమైన మార్పులు తీసుకురావడం ద్వార విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. విద్యాశాఖా మంత్రి

మిగతా 2లో



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి బి.సి

### విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను

## నిర్ధేశించుకోండి

- విద్యారంగానికి పెద్దపీఠ వేస్తున్న ప్రభుత్వం
- కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

2 లో




మాట్లాడుతున్న కలెక్టర్ డా.ఏ సిరి

### విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కష్టపడాలి

- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ ,అధికారులు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు బాగుపడాలంటే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కృషి అధికంగా ఉండాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా అన్నారు. మండల కేంద్రమైన చాగలమర్రిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల( బాలుర ) లో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ప్రధాన ఉపాధ్యాయుడు జీవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలొ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

మిగతా 2లో

### విద్యాభివృద్ధికి

## ప్రభుత్వం కృషి

-కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్‌కమర్ అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 3.0

మిగతా 2లో




కార్యక్రమంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నూరల్‌కమర్

సూర్య



# తల్లిదండ్రుల సహకారంతోనే విద్యార్థుల భవిష్యత్తు

(మొదటి పేజి తరువాయి)



విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు

శుక్రవారం నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పేటీఎం బడి వైపు ఒక అడుగు కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాల, ఇంటి వద్ద పర్యవేక్షణ అత్యవసరం అన్నారు. తలిఇ్లదండ్రులు తమ పిల్లల చదువు, క్రమశిక్షణపై రోజు వారి శ్రద్ధ చూపాలని, ఉపాధ్యాయులు బోధనలో మరింత నాణ్యతను పెంచాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉత్సవ వాతావరణంలో జరిగిన ఈసమావేశంలో పాల్గొనడం ఎంతో సంతోషకరం అన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాల వైపు ఒక అడుగు వేయాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం విద్యార్థుల విజయానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనే రెండు బలమైన స్తంభాలపైనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని ఈ పేరెంట్స్- ఉపాధ్యాయుల సమావేశం విద్యార్థుల పురోగతిని సమీక్షించేందుకు సమస్యలను చర్చించేందుకు ఒక పవిత్ర వేదిక కావాలన్నారు. ప్రతి విద్యార్థిలోను అపారమైన సృజనాత్మకత, ప్రతిభ దాగి ఉంటాయని వాటిని వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులదని అదే సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పాఠశాల తరువాత ఇంట్లో ఎంతసమయం చదువుకు కేటాయిస్తున్నారో గమనించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమాన అవకాశాలు లభిస్తాయన్నారు అనంతరం మంత్రి ఫరూక్‌ను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. సమావేశం ముగిసిన అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచిని, నాణ్యతను పరిశీలిస్త వారితో కలిసి భోజనం చేశారు విద్యార్థినీల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు, ఉర్ధూ డిఐ అస్మద్దీన్, ఎంపీడీఓ సుగుణశ్రీ, నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ విశ్వనాథ్‌రెడ్డి, నీటి సంఘాల చైర్మన్ ఇలియాజ్, బాల ముని తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ జూనియర్ కళాశాలలో :** నంద్యాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్- ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖలీల్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఉత్తీర్ణత సాధించా మంచి పనులు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో సుకుమార్, శ్రీనివాసులు, సునందలక్ష్మి లు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోండి

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అన్నారు. శుక్రవారం కల్లూరు మండంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 3.0 కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయం, రిచ్ విటమిన్ గార్డెన్, పునరుత్పాదక ఇంధన పార్క్, వాక్యూమ్ క్లీనర్ తదితర సైన్స్ ఎగ్జిమిషన్ ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులు వివరిస్తున్న తీరును కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ పట్ల స్ఫూర్తి కలిగించేలా మాట్లాడారు. నేను కూడా చదువు మీద దృష్టి పెట్టి రోజుకు 14గంటలు చదివి మెడిసిన్ (ఎంబిబిఎస్) సీటు సాధించానని తర్వాత గ్రూప్-1పరీక్షల్లో విజయంతో ప్రస్తుతం జిల్లా కలెక్టర్‌గా మీ ముందున్నాన న్నారు. నాకు ఈ స్థాయి రావడానికి నా తల్లిదండ్రుల పోత్రాహం, గురువుల మార్గదర్శకత, కష్టపడి చదివిన శ్రమ కారణమని ఆమె విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా విద్యార్థులు విడిచిపెట్టకూడదన్నారు. ఎప్పుడు ఆనందంగా, సానుకూల ఆలోచనలతో ఉండాలని, ఇతరులకు సహాయం చేసే మనస్తత్వం పెంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. నేటి నుండి పదవ తరగతి ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యంగా 100డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామన్నారు. ప్రతిరోజు సబ్జెక్టుకు సంబంధించిన బోధన అనంతరం విద్యార్థులకు 20మార్కుల పరీక్షలు నిర్వహించి సాయంత్రం 5గంటలలోపు స్కాన్ చేసి జిల్లా కేంద్రానికి అప్‌లోడ్



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్, అధికారులు

చేసేవిధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. విద్యాధికారులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా అమలు చేసి ప్రతి విద్యార్థి హాజరును నిర్ధారించాలన్నారు. విద్యార్థులు 100రోజుల ప్రణాళికలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాన్ని సాధించాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, బాల్య వివాహాల నివారణపై విద్యార్థులు ప్రదర్శించిన నాటికలను వీక్షించారు. తదనంతరం కలెక్టర్, అధికారులు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్‌పాల్, స్టేట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్చర్ డైరెక్టర్ నాగమణి, ఎంఈఓ వనజ, తహశీల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాల మేరకు ప్రవర్తించాలి

(మొదటి పేజి తరువాయి)



జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి బి.సి జనార్ధన్‌రెడ్డి

నారా లోకేష్ విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేసి మెరుగైన విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఇటీవల మెగా డి.ఎస్.సిని ఏర్పాటు చేసి దాదాపుగా 16వేల పైచిలుకు డిఎస్సి అభ్యర్థులకు ఒక పెద్ద పండుగ లాగ కార్యక్రమాన్ని నిర్వహించి వారందరినీ ప్రభుత్వ ఖర్చులతో అమరావతికి రప్పించి పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. దీంతో వారందరిలో ఆనందోత్సాహాలు వెల్లువిరిశాయని అన్నారు. తమ ప్రభుత్వం త్వరలో మరోక డి.ఎస్.సిని ప్రకటించి నిరుద్యోగ ఉపాధ్యాయ అభ్యర్థుల ఆశలను తీర్చడానికి కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో నాడు – నేడు పేరుతో అరకొరగా చేసి వదిలేసిన పనులను తాము పూర్తి చేస్తున్నామన్నారు. తాను గతంలో పట్టభద్ర ఎమ్మెల్సి సందర్భంగా అవుకు ఉన్నత పాఠశాలకు వచ్చినప్పుడు ఇక్కడి విద్యార్థులు తమపట్ల చూపిన గౌరవ ఆదరాభిమానాలు తానెన్నడు మరువలేనని అందుకనే ప్రస్తుతం తాను ఈ సమావేశానికి రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యకలాపాలను ప్రదర్శించారు. వాటిని తిలకించిన మంత్రి వారిని అభినందించడమే కాకుండా వారికి ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేశారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి చల్లా విజయ భాస్కర్ రెడ్డి, అవుకు మండల తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు ఐ.వి ఉగ్రసేనారెడ్డి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు ఐ.వి పక్కీరారెడ్డి, ఎంపిడిఓ రామకృష్ణవేణి, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, తహశీల్దార్ మల్లికార్జున రెడ్డి, ఎం.ఈ.ఒలు శ్రీధర్‌రావు, వెంకటేశ్వర రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సి.ఐ మంజునాథ రెడ్డి, పలువురు కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రజలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

(మొదటి పేజి తరువాయి)

కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది. శుక్రవారం పట్టణంలోని పిఎం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశశలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌కు ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నూరల్‌కమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని బాలికల తల్లిదండ్రులతో కలిసి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మహాత్మజ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలయోగి గురుకుల పాఠశాల, కేజీబీవి గురుకుల పాఠశాల, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో మరియు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల యందు ఘనంగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని సభను విజయవంతం చేశారు. విద్యాభివృద్ధి కొరకు ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్నటువంటి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, గుడ్లు, చిక్కి, పుస్తకాలు, స్కూల్ బ్యాగ్స్, పథకాల గురించి పలు అంశాలపై నేరుగా తల్లిదండ్రులతో, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, అధ్యాపకులు నేరుగా చర్చించి విద్యార్థుల విద్యాభివృద్ధి పై సూచనలు అందించారు.

## చిన్నటేకూరులో మెగా పేరెంట్స్ మీటింగ్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మెగా పేరెంట్స్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ జి నాగశేషాచల రెడ్డి హాజరయ్యారు. పాఠశాల పరిసర ప్రాంతాలను, మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి ఏవైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి జాకీర్ హుసేన్, పంచాయతీ కార్యదర్శి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల, ఉపాధ్యాయులు కష్టపడాలి

(మొదటి పేజి తరువాయి)

జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం చాలా అధికంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల బోధన విషయాలను తల్లిదండ్రులు అడిగి తెలుసుకుని విద్యార్థులు ఇంటి వద్ద ఆచరించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 1962 పాఠశాలలు ఉండగా 1336 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యా శాఖ మంత్రి ప్రభుత్వ పాఠశాలలో చక్కటి విద్య బోధన అందించేందుకు పలు మార్పులు తీసుకొచ్చిందని అందులో భాగంగానే విద్యతోపాటు పౌష్టికాహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన భోజనంతోపాటు పౌష్టికాహారణ అందిస్తున్నారన్నారు. అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చేపట్టిన వందరోజుల విద్య నైపుణ్యాలను విద్యార్థులకు అందించి తొలిమెట్టు కావాలని సూచించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్య నైపుణ్యాలను పూర్తిగా విద్యార్థులకు అర్థమయ్యే పద్ధతిలో బోధించి చక్కటి విజయాలు సాధించేందుకు జిల్లాలోని విద్యాశాఖ అధికారులకు, మండల విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు ఇప్పటికే సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటినుండి ప్రతి స్కూల్లో వందరోజుల సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా బోధనను పూర్తిచేసి మంచి ఫలితాలు వచ్చేలాగా ఉన్న ప్రతి విద్యార్థి పాటుపడాలన్నారు. విద్యతోపాటు విద్య నైపుణ్యాలను ఆటలు, సాంస్కృతిక ఇతర రంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గవర్నమెంట్ అధికారులుగా ఎక్కువ శాతం ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే పోటీ పరీక్షలకు విజయం సాధించాలన్నారు. మారుమూల ప్రాంతాలలో నుండి తాను జిల్లా పరిషత్ పాఠశాలలో టెక్కలి. టెక్కలిలో చదివి ఏపీ ఆర్ జె సి ఇంటర్, డిగ్రీ చదివిన తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ చేయడం జరిగిందన్నారు. అప్పట్లో 12 వేల మంది పీజీ పరీక్షకు పరీక్ష రాయగా, కేవలం 12 సీట్లు మాత్రమే జాతీయపరంగా ఉన్నాయని 12,000 మందిలో తాను షీటు సాధించడం12 సీట్లు నేను విజయం సాధించడం జరిగిందన్నారు. పోటీ పరీక్షలకు పాల్గొనే విద్యార్థులు శ్రమ పడితే కష్టమైనా సీటు లభిస్తుంది అన్నారు. డాక్టర్ విద్యను అభ్యసించాలంటే దేశవ్యాప్తంగా 25 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్ష ఆ నీట్ పరీక్షల్లో విజయం సాధించిన వారికే డాక్టర్ చదివేందుకు అర్హులవుతారన్నారు. కావున ప్రతి విద్యార్థి తమ ముందున్న లక్ష్యాన్ని ఎంచుకొని ఇప్పటినుండే మంచి ఫలితాలు సాధించాలన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 179 మంది విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నారని ఆత్మీయ సమావేశానికి వచ్చిన నాకు పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు విజయం సాధించినప్పుడు ఈ తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కు సార్ధకత లభిస్తుందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరిపితే ఇరువురు తల్లిదండ్రులపై కేసు నమోదు చేయబడుతుందని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాల పై అవగాహన చేశామని 722 జరిగాయని, అవి ఈ ఏడాది 432 పెళ్లిళ్లు చేశారని, ఏడాది ఆళ్లగడ్డలో వివాహం చేసిన తల్లిదండ్రులపై కేసు నమోదు చేశామన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించిన, పెళ్లిళ్లు చేసిన కేసులు తప్పవని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన తర్వాతనే పెళ్లిళ్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో స్కూల్ చైర్మన్ గౌస్, ఎంపీపీ వీరభద్రుడు ప్రధానోపాధ్యాయులు జీవయ్య, పలువురు ఉపాధ్యాయుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు గురించి ప్రసంగించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చేశారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా టిడిపి నాయకులు బిసి సంఘం స్పోప్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్, పట్టణ అధ్యక్షుడు అలంసాగరి హనీఫ్, యువ నాయకుడు ఎమ్మెస్ సంయుద్దీన్, జిగ్గిగారి కొలిమి ఆసరఫ్, కొలిమి షరీఫ్, గుత్తి నరసింహుడు, తమ్ముడు మల్లికార్జున పాల్గొన్నారు.

సూర్య శనివారం 06 డిసెంబరు 2025

# తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల టిడిపి కన్వీనర్ కాత**




**మిడుతూరు,మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని పాఠశాలలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. శుక్రవారం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి మరియు కస్తూరిబ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మిప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సాయి తిమ్మయ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కాత రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పరిచయాలు బాగుంటే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని అందుకే తల్లిదండ్రులకు ఎన్ని పనులు ఉన్నా పాఠశాలకు వెళ్లి మా పిల్లలు ఎలా చదువుతున్నారు సార్ అని అడిగితే మీ పిల్లలు లోటుపాట్లు తెలియజేస్తారనీ అప్పుడే మీ పిల్లలు గురించి తెలుసుకుని ఇంటి వద్ద ఎలా చదివించాలి అర్థం అవుతుంది. అప్పుడే పిల్లలు బాగుపడతారని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు మంచి అలవాట్ల గురించి మంచి గుణాలు గురించి ఉపయోగాలు చెప్తారని అలాగే చెడు అలవాట్లు చెడు వ్యసనాల గురించి నష్టాలు చెప్తారని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో టి శ్రీనివాసులు ఎంపీడీవో దశరథ రామయ్య డిప్యూటీ ఎంపీడీవో సురేష్ విద్యా కమిటీ చైర్మన్ మొలకసిమ నాగేశ్వర్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ సిబ్బంది డాక్టర్లు వైద్య సిబ్బంది,ఇతరులు పాల్గొన్నారు.

## హోంగార్డుల సంక్షేమమే ముఖ్యం – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


వైద్యులను సన్మానిస్తున్న జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** హోంగార్డుల సంక్షేమమే ముఖ్యమని, ప్రతిఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. 63వ హోంగార్డు రైజింగ్ డే సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పరేడ్ మైదానంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉచిత మెగా మెడికల్ క్యాంపును ప్రారంభించారు. వైద్య శిబిరంలో వైద్యులు హోంగార్డు సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోంగార్డులకు, హోంగార్డు కుటుంబాలకు ఆరోగ్య సమస్యలుంటే ప్రాథమిక దశలోనే గుర్తించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాన్సర్, గైనకాలజీ, పాప్ స్మియర్, బిపి, షుగర్, ఈసిజి తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే వారు తమ విధులను బాగా నిర్వహించవచ్చన్నారు. అనంతరం వైద్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డిఎస్పీ బాబు ప్రసాద్, హోంగార్డు డిఎస్పీ ప్రసాద్, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ డా. స్రవంతి, అమీలియో హాస్పిటల్ డాక్టర్లు, హోంగార్డు ఆర్ఐ పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాయణం ఏ యుగానికైనా అనుసరణీయ గ్రంథం


సభలో ప్రసంగిస్తున్న ప్రవచన కర్త

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** వాల్మీకి మహర్షి రచించిన రామాయణ గ్రంథం ఏ యుగానికైనా అనుసరణీయ గ్రంధమని పుట్టపర్తి చాగంటి జ్ఞాన సర్వసతి బిరుదాంకితులు, ప్రముఖ ప్రవచన కర్త వెంపల అన్నాజీ సాయిరాం పేర్కొన్నారు. మండలంలోని హరివరం గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీమద్ రామాయణ సప్తాహం కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల మాట జవదాటని కొడుకుగా, ఏకపత్నీవ్రతుడిగా, గురువుకు మంచి శిష్యుడిగా, అన్నదమ్ములకు ఆదర్శ సోదరుడిగా, చెడుపై ఎప్పుడైనా మంచితనాన్ని గెలుపుని నిరూపించే పాత్రలను శ్రీరాముడు నిరూపించాడని అన్నారు. ఈ ప్రవచనాలను వినడానికి హరివరం గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలైన నర్సిపల్లె, సుద్దమ్మల, ఉయ్యాలవాడ, ఆర్.పాంపల్లె, తదితర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు తొలగింపునకు ప్రత్యేక దృష్టి : కమీషనర్


పనులను పరిశీలిస్తున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగింపునకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు నగరపాలక కమీషనర్ విశ్వనాథ్ అన్నారు. శుక్రవారం కుదింపు పనులను కమీషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని, వీలైనంత వేగంగా ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే రహదారుల విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నారు. గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కూడలి వెడల్పు ఉండటం కారణంగా వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూడలిని కుదింపు చేస్తున్నామన్నారు. రాజ్‌విహార్ వైపు 15అడుగులు, సి క్యాంపు వెళ్లే వైపు 9అడుగులు తొలగిస్తున్నామని, రూ.28లక్షలతో చేపడుతున్న ఈ పనులను మూడు వారాల్లో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి నాగశివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య పర్యవేక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యం – మంత్రి బి.సి

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి**


ఎక్స్‌రే పరికరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి బి.సి

**అవుకుమేజర్,న్యూస్:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అవుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కృషి వల్ల ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు ఇచ్చిన 5 అత్యాధునిక కంప్యూటర్లు, 1 వాటర్ ప్యూరిఫైర్ తదితర రూ. 28లక్షల విలువ గల పరికరాలను ప్రారంభించి వైద్య సిబ్బందికి అందజేశారు. అలాగే అత్యాధునికంగా అమర్చిన ఎక్స్‌రే యంత్రాన్ని కూడా ప్రారంభించిన అనంతరం ఆయన వైద్యశాలలో ఉన్న ఇన్ పేషెంట్ల వద్దకు వెళ్లి వారికి వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యశాల పరిశుభ్రతను కూడా పరిశీలించి ఓపి విభాగంలో ఏరకంగా పని చేస్తున్నారో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశాలకు చెందిన వైద్యులు సదరు శ్రీనివాసులు, డాక్టర్ అభినయ్ తదితర వైద్యులతో మరియు సిబ్బందితో ఆయన సమావేశమై వైద్యశాలకు కావాల్సినటువంటి మౌళిక సదుపాయాల గురించి తదితర వసతుల గురించి సిబ్బంది గురించి కూలంకషంగా అడిగి తెలుసుకున్నారు. వారు చెప్పిన వివరాలను నమోదు చేసుకొని పరిశీలించి ఆసుపత్రికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరమణా నాయక్, జిసిసి డైరెక్టర్ అరున్ నాయక్, బత్తిని మద్దిలేటి గౌడ్, తిక్కన్న, పపలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నతస్థాయి..ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మెన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి**
**-విద్యార్థులకు ఒక లక్ష ప్రోత్సహకాలు ప్రకటన**
**-ఎంపి సాయంతో మౌళిక వసతుల కల్పనకు నిధులు**
**-ధర్మవరం మన్నె సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు**


విద్యార్థినికి ప్రశంస పత్రం అందిస్తున్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** విద్యతోనే విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పాతపేట జడ్పిహెస్కూల్, జడ్పిబాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నారని, విద్యార్థుల విద్య యొక్క పురోగతి, ప్రవర్తన, భవిష్యత్తు ప్రణాళికలపై అవగాహనతో పాటు పాఠవాల అభివృద్ధికి తల్లిదండ్రుల తోడ్పాటు నందించడం కోసం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఆయా పాఠశాలలో రానున్న పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు వరుసగా రూ.25వేలు, రూ.15వేలు, రూ.10వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఆయన హామిచ్చారు. గత ఏడాది కూడా ఇచ్చిన మాట ప్రకారమే ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి లక్ష రూపాయల మేర విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అదేవిధంగా జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సౌకర్యం సరిగ్గా లేక విద్యార్థినీలు ఎదుర్కుంటున్న ఇబ్బందులను ఇటీవల పాఠశాల సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఆయన సమస్యను నంద్యాల జిల్లా ఎంపి బైరెడ్డి శబరి దృష్టికి తీసుకువెళ్ళగా మరుగుదొడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను ఆమె తక్షణమే మంజూరు చేస్తామని హామిచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల మల్లికార్జున, టిడిపి నాయకులు కోట్రికే వెంకటఫణిరాజ్, పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్పందన

**-వేడుకల్లో పాల్గొని సందేశాన్ని అందించిన అధికారులు, ప్రజాప్రతినిధులు**



తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంతో పాటు మండలంలోని వలు పాఠశాలలు కళాశాలల్లో శుక్రవారం ఘనంగాతల్లిదండ్రులు, ఉపాధ్యాయులఆత్మీయసమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలంటే తల్లిదండ్రుల సహకారం అవసరముని సూచించారు అప్పుడప్పుడు పాఠశాలకు వచ్చి తల్లిదండ్రులు వారి పిల్లల చదువు గురించి తెలుసుకోవాలని సూచించారు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కళాశాలల ప్రిన్సిపాల్‌లు ధన్యవాదాలు తెలియజేశారు డాఅంబేద్కర్ గురుకులం బాలికల ఆర్ పి ఆర్ పి లో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్సు విద్యార్థుల సమావేశంలో ఎంపిడిఓ సూర్జహాన్, ఎఇఓ శోభవివేకవతి, గురుకులప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో కమీషనర్ కిషోర్, అళ్లగడ్డ మున్సిపాల్టీ 20వ వార్డు కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాష,ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్లో మండల ప్రత్యేకాధికారి శ్రీహరగోపాల్, కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాష,కాళికామాత ఆలయం వద్ద ప్రాథమికపాఠ శాలలో కౌన్సిలర్ షేక్ హుస్సేన్ భాషలుపాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఎద్దుల పాపమ్మ పెద్దమందులేటి ప్రభుత్వజూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజశేఖరరెడ్డి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి అర్ధసంవత్సర పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు. ఆళ్లగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన సమావేశంలో తహశీల్దారు జ్యోతిరత్నకుమారి, ప్రధానోపాధ్యాయులు వీరరాఘవయ్యలు పాల్గొని విద్యార్థులు అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మాతృకళాశాల రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి

**-భవిష్యత్తులోనూ కళాశాల అభివృద్ధికి సహకరిస్తా: డాక్టర్ మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాల ఆవరణలో 'తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం (మెగా 3.0)' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు హాజరయ్యారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం ఆయనను సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆల్ఫ్రెడ్ రాజు తన సొంత ఖర్చులతో కళాశాల విద్యార్థుల కోసంనిర్మించిన నూతన 'కళావేదిక'ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే కళాశాలలో తాను విద్యనభ్యసించానని, పూర్వ విద్యార్థిగా నేడు ఈ వేదికను నిర్మించి కళాశాలకు అందించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా కళాశాలకు ఏదైనా చేయాలన్న కోరిక నేటితో నెరవేరిందన్నారు. విద్యారంగానికి, విద్యార్థుల సౌకర్యార్థం భవిష్యత్తులోనూ కళాశాలకు ఏ అవసరమొచ్చినా తన వంతు సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. తనను గుర్తించి ఆహ్వానించిన ప్రిన్సిపాల్‌కు, సిబ్బందికు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మల్లెలకు సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

# GENERAL ENGLISH for All Competitive Exams

## Usage of Prepositions

**Rules with regard to usage of Prepositions**

1) Don't use'to' before the word 'home'
Ex. : Are you going home? (Correct)
Are you going to home? (Wrong)
Note : If you use any possessive form before the word 'home', 'to' should be used.

2) Don't use any preposition after transitive verbs like - discuss, orders, describe, attack, demand etc. in active voice.
Ex. : a) He ordered for a cup of tea (wrong)
He ordered a cup of tea (Correct)
b) He attacked on me on the way (Wrong)
He attacked me on the way (Correct)
NOTE :
i) A verb is said to be transitive verb when it takes the object directly without the help of any preposition.
Ex. : He resembles his father. (Correct). [Here, 'resemble' is transitive verb. It is capable of taking the object 'his fater' directly. So, we should not use any preposition like to, with etc.,]
He resembles to/with his father . (Wrong)
ii) In passive voice, we will use preposition 'by' after these transitive verbs.
Ex. : The customer demanded payment (Active voice).
Payment was demanded by the customer. (It is passive voice. So, 'by' is used after 'demanded' though it is a transitive verb)

iii) After preposition, we use objective form of pronoun.
Ex. : a) He is angry with me. (Here, 'with' is preposition and 'me' is objective form if "I")
b) He talked to her yesterday. (Here 'to' is preposition and 'her' is objective form of 'she')

iv) When ever our sentence includes two words which are to be followed by two different prepositions, those two prepositions should be used.
Ex. : a) He is fond of and well versed in music.
('fond' takes 'of' and 'verse' takes 'in')
If we split up the above sentence, it will be as follows :
Part - A : He is fond of music.
Part - B : He is well versed in music.
b) Please be aware of and abide by all these rules when analysed, it will be as follows :
Part - A : please be aware of all these rules
Part - B : please abide by all these rules.

v) Don't use any preposition before words like - Today, yesterday, tomorrow, this evening, last night etc.,
Ex. : I saw you on yesterday (wrong)
I saw you yesterday.

vi) Verbs like : talk, say, suggest, speak, reply etc. should be followed by 'to' whenever we have to use 'object'.
Ex. : a) He says to me that he will take leave.
b) He talks to you tomorrow.

vii) Don't use 'of' after 'all' if the next word is not a pronoun.
Ex. : a) All of our students can get good marks (Correct)
(After 'all', 'of' is used because next word is 'our' which is possessive form of pronoun 'we')
b) All students can get good marks (Correct)

viii) Sometimes two prepositions will be used without gap. Then first preposition attains the status of adverb and second one plays the role of preposition.
Ex. : a) When you come across heavy traffic, please step up on the break. (Here, 'up' and 'on' are used without gap. 'up' is to be identified as adverb and 'on' is to be taken as preposition.
b) He came in to talk to me. (Here 'in' and 'to' are used without gap. 'in' becomes adverb and 'to' plays the role of preposition.

ix) Some words like : confident, prohibit, insist, succeed etc., will take their own fixed preposition and thereafter 'ing' form will be used.
Ex. : a) He is confident of getting first rank. (Correct)
(The word 'confident' takes 'of' as fixed preposition and then 'confident of' is followed by 'ing' form i.e. getting)
b) She was prohibited from parking the car here (Correct)
(The word "prohibit" takes 'from' as fixed preposition and then 'prohibit from' is followed by 'ing' form i.e. parking.

x) Some words like : stop, enjoy, avoid, etc., take 'ing' form without any preposition.
Ex. : a) stop writing b) Avoid smoking
c) Enjoy teaching

xi) The prepositions 'under' and 'below' give almost same meaning. But there is difference in usage. When ever there is physical coverage, use 'under' and when there is no such physical coverage, use 'below'.
Ex. : a) The ball is uder the table. (Here, 'ball' is covered by 'table' physically)
b) your body's temperature is below 100°F. (Here, the concept of physical coverage can not be observed).
c) They are below average students. (Here also, no physical coverage).
d) Pakistan ranks below Burma. (No physical coverage).

xii) The following are special usages of 'under' :
a) In connection with expression of age, use 'under'.
ex. : Alcoholic products should not be sold to those who are under the age of 21 years.
b) In connection with expression of management/ control, use 'under'
Ex. : The water board works under the department of Irrigation.
c) In connection with expression of state/ condition, use 'under'.
Ex. : Our theatre is under construction.

xiii) How to use 'by', 'in', and 'on' with regard to transport?
- Go through the following exampls :
a) I have reached my destination by bus.
b) You have travelled in Hari's car.
c) Let us book tickets on train.
Whenever, our aim is to indicate the means of transport, we have to use 'by'. Suppose, someone has asked you, 'How did you come here?", then you will answer, 'By bus/ by train' etc., When ever our expression includes the sense of possession, we have to use 'in'. Someone may say, 'please travel in my car'. To express the sense of booking tickets/ reservation etc., we have to use 'on'. Someone may say, 'Book tickets on train because, I was advised by doctor not to travel by bus'.

# విద్య, ఉద్యోగ సమాచారం




**కేంద్రీయ, నవోదయ విద్యాలయాల్లో 15,101 ఉద్యోగాలు**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే కేంద్రీయ విద్యాలయ సంఘటన్ , నవోదయ విద్యాలయ సమితి సంయుక్తంగా దేశవ్యాప్తంగా 15,101 టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నియామక ప్రక్రియను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిర్వహిస్తుంది. ఇందులో ఎంపికైన వారు దేశంలో ఎక్కడైనా గ్రామీణ, పట్టణ, రెసిడెన్షియల్ క్యాంపస్‌లలో పని చేయాలి.

**పోస్టుల వివరాలు ..**

అసిస్టెంట్ కమిషనర్ : 17
ప్రిన్సిపల్ పోస్టుల సంఖ్య: 227
వైస్ ప్రిన్సిపల్ పోస్టుల సంఖ్య: 58
పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (PGTs) :2,996
ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (TGTs) : 6,215
ప్రైమరీ టీచర్ పోస్టులు : 2,684
PRT (సంగీతం) పోస్టులు: 187
స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు: 987
TGT స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు 493
PRT స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులు 494)
లైబ్రేరియన్ పోస్టులు : 281
(KVS 147 + NVS 134)
KVS బోధనేతర పోస్టుల సంఖ్య: 1,155
NVS బోధనేతర పోస్టుల సంఖ్య: 787

ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత పోస్టును బట్టి 10వ తరగతి/ 12వ తరగతి/




గ్రాడ్యుయేషన్/ 50% మార్కులతో మాస్టర్స్ డిగ్రీ, B.Ed/ ఇంటిగ్రేటెడ్ B.Ed, M.Edలో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

**వయోపరిమితి**

వయోపరిమితి ఆయా పోస్టులను బట్టి 35 నుంచి 50 సంవత్సరాల వరకు ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా అనుభవం కూడా ఉండాలి. టీచింగ్ పోస్టుల (PRT & TGT పోస్టులు)కు CTET లో అర్హత సాధించి ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

**దరఖాస్తు విధానం, తేదీలు**

ఆసక్తి కలిగిన వారు నవంబర్ 14వ తేదీ నుంచి డిసెంబర్ 4 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపిక విధానం, రాత పరీక్ష తేదీలు, సిలబస్ వంటి వివరాలు త్వరలోనే వెల్లడిస్తారు. ఇందుకు సంబంధించిన వివరాలకు https://kvsangathan.nic.in/వెబ్‌సైట్ చూడండి.

**జనవరిలో టెట్ రాత పరీక్ష**

తెలంగాణ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్ 2026)కు నవంబర్ 15వ తేదీ నుంచే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనాయి. దరఖాస్తు ప్రక్రియ నవంబర్ 29, 2025వ తేదీ వరకు కొనసాగుతుంది. టెట్ పరీక్షలను వచ్చే ఏడాది జనవరిలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. టెట్ ఫలితాలను ఫిబ్రవరి 10 నుంచి 16వ తేదీల మధ్య వెల్లడిస్తారు.

కేటగిరీల వారీగా టెట్ అర్హత మార్కులను వెల్లడించారు. ఇప్పటివరకు జనరల్, బీసీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు మాత్రమే ఉండేవి. ఈసారి కొత్తగా ఆర్థికంగా వెనుకబడిన ఈడబ్ల్యూఎస్ కేటగిరీని తీసుకొచ్చారు. ఐతే ఈడబ్ల్యూఎస్ విభాగంలోనూ జనరల్ కేటగిరీ మాదిరిగానే 60 శాతం మార్కులను అర్హతగా నిర్ణయించారు.

**ఎయిమ్స్‌లో ఉద్యోగాలు**

న్యూ ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS).. దేశ వ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్స్, కేంద్ర ప్రభుత్వ ఇన్‌స్టిట్యూట్‌లలో రెగ్యులర్ ప్రాతిపదికన 1,383 గ్రూప్-బీ, సీ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. అర్హత కలిగిన అభ్యర్థులు 2025 డిసెంబర్ 2వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు..**

అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ : 121
అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్ : 102
ల్యాబ్ అటెండెంట్ గ్రేడ్-2/టెక్నీషియన్ : 80
జూనియర్ స్కేల్ స్టెనో(హిందీ) : 71
టెక్నీషియన్ (రేడియాలజీ): 105
సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ : 121
ఫిజియోథెరపిస్ట్/జూనియర్ ఫిజియోథెరపిస్ట్ : 46
సానిటరీ ఇన్‌స్పెక్టర్/సానిటరీ ఇన్‌స్పెక్టర్ జీడీ : 33
ఫార్మసిస్ట్/ఫార్మసిస్ట్ గ్రేడ్-2 : 35
అసిస్టెంట్ డైటీషియన్ : 17

పోస్టులను అనుసరించి అభ్యర్థులు పదోతరగతి, డిప్లొమా, డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి. వయోపరిమితి వివిధ విభాగాల్లోని పోస్టులను అనుసరించి 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి. రాత పరీక్ష ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

October 2025

**ఫ్రాన్స్ ప్రధానిగా మళ్లీ లెకొర్నూ నియామకం..**

- 4 రోజుల క్రితం రాజీనామా చేసిన ఫ్రాన్స్ ప్రధాని సెబాస్టియన్ లెకోర్నూను తిరిగి పదవి అధిష్ఠించాల్సిందిగా అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ కోరారు.

**చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు..**

- చైనాతో వాణిజ్య యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి తెరతీశారు. చైనా దిగుమతులపై 100 శాతం అదనపు టారిఫ్‌లు విధించారు.

**500 బిలియన్ డాలర్ల క్లబ్‌లో ఎలాన్ మస్క్**

- టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎలాన్ మస్క్ ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర విలువ కలిగిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

**పాకిస్తాన్ - ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఉద్రిక్తత**

- పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తాలిబాన్ నేతృత్వంలోని ఆఫ్ఘన్ దళాలు డ్యూరాండ్ లైన్ వెంట ఉన్న అనేక పాక్ ఆర్మీ ఔట్ పోస్టులను స్వాధీనం చేసుకున్నాయి. ఖైబర్ –పఖ్తుంక్వా, బలూచిస్థాన్ – డాన్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో పాక్ సైనికులు 12 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆఫ్ఘన్ ప్రకటించింది.

**మైక్రోసాఫ్ట్ సలహాదారుగా రిషి సునాక్....**

- యూఎస్ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఏఐ స్టార్టప్ ఆంత్రోపిక్‌లో సీనియర్ సలహాదారుడిగా చేరినట్లు బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ ప్రకటించారు.

**భారత్-యూకే మధ్య రక్షణ ఒప్పందం ...**

- భారత దేశంలో బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ రెండు రోజుల పర్యటన సందర్భంగా ఇరు దేశాల మధ్య 350 మిలియన్ బ్రిటీష్ పౌండ్ల (రూ.3,675 కోట్లు) విలువైన వివిధ రక్షణ ఒప్పందాలు కుదిరాయి. దీనిలో భాగంగా యూకే తయారీ లైట్ వెయిట్ మల్టీ రోల్ మిస్సైల్స్ (ఎల్ఎంఎం)లు భారత ఆర్మీకి అందజేస్తారు. ఈ క్షిపణులు గగనతలం నుంచి గగనతలం, ఉపరితలం నుంచి గగనతలం, ఉపరి తలం నుంచి ఉపరితలంపైకి ప్రయోగించవచ్చు. గురుగ్రామ్, బెంగళూర్, ముంబయి నగరాల్లో బ్రిటన్ వర్సిటీలు తమ క్యాంపస్‌లు ఏర్పాటు చేయబోతున్నాయి.

**1. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఏ రోజున జాతీయ తపాలా దినోత్సవాన్ని జరుపుకుంటారు?**
1. అక్టోబర్ 8 2. అక్టోబర్ 9
3. అక్టోబర్ 10 4. అక్టోబర్ 11
Answer : 3

**2. 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సమావేశం (CPC) ఆతిథ్య దేశం ఏది?**
1. యునైటెడ్ కింగ్డమ్ 2. బార్బడోస్
3. కెనడా 4. ఆస్ట్రేలియా
Answer: 2

**3. అక్టోబర్ 2025లో ఏ దేశం తన మొట్టమొదటి జాతీయ బాలల రక్షణ విధానాన్ని ప్రారంభించింది?**
1. ఫిజీ 2. తువాలు
3. టోంగా 4. పెరూ
Answer: 1

**4. అక్టోబర్ 2025లో విశాఖపట్నం ఓడరేవులో ప్రవేశపెట్టబడిన భారతదేశపు మొట్టమొదటి వెరీ లార్జ్ గ్యాస్ క్యారియర్ (VLGC) పేరు ఏమిటి?**
1. శివాలిక్ 2. తపతి
3. గోదావరి 4. కోణార్క్
Answer: 1

**5..2025 నోబెల్ శాంతి బహుమతి ఎవరికి లభించింది?**
1. మరియా కొరినా మచాడో
2. డోనాల్డ్ ట్రంప్ 3. కాసి కుల్మాన్
4. ఓలే డాన్బోల్ట్
Answer: 1

**6. సావల్కోట్ జల విద్యుత్ ప్రాజెక్టును ఏ నదిపై ప్రతిపాదించారు?**
1. జీలం 2. చీనాబ్
3. సింధు 4. రావి
Answer: 2

**7. ప్రపంచంలో మొట్టమొదటి ప్రత్యక్ష నీటి అడుగున ఇంటర్వ్యూను నిర్వహించిన ద్వీప దేశం ఏది?**
1. పలావు 2. టోంగా
3. తువాలు 4. సమోవా
Answer: 1

**8. న్యూఢిల్లీలో జరిగిన 2025 ISSF జూనియర్ ప్రపంచ కప్లో పతకాల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన దేశం ఏది?**



1. భారతదేశం 2. సైప్రస్
3. ఫిన్లాండ్ 4. ఇరాన్
Answer: 1

**9. క్లోరోఫైటమ్ వనపుష్పం అనే కొత్త మొక్క జాతి ఇటీవల ఏ రాష్ట్రంలో కనుగొనబడింది?**
1. కేరళ 2. మహారాష్ట్ర
3. పశ్చిమ బెంగాల్ 4. తమిళనాడు
Answer: 1

**10. నార్వేలో జరిగిన ప్రపంచ ఛాంపియన్షిప్లో మహిళల 48 కిలోల విభాగంలో భారత వెయిట్లిఫ్టర్ మీరాబాయి చాను ఏ పతకాన్ని గెలుచుకుంది?**
1. బంగారు పతకం
2. వెండి పతకం
3. కాంస్య పతకం
4. ప్రైవేవీ కావు
Answer: 2

**11. మహిళల T20 ప్రపంచ కప్ – అంధుల క్రికెట్కు ఏ దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి?**
1. భారతదేశం మరియు ఆస్ట్రేలియా
2. శ్రీలంక మరియు భారతదేశం
3. భారతదేశం మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్
4. భారతదేశం మరియు బంగ్లాదేశ్
Answer : 2

**12. టోమాహాక్ అనేది ఏ దేశం అభివృద్ధి చేసిన సబ్సోనిక్ క్రూయిజ్ క్షిపణి?**
1. రష్యా 2. యునైటెడ్ స్టేట్స్
3. చైనా 4. భారతదేశం
Answer: 2

**13. సాహిత్య నోబెల్ బహుమతిని ఇప్పటి వరకు ఎంత మంది మహిళలు అందుకున్నారు?**
ఎ.15 బి. 18
సి. 22 డి. 04
Answer: 2

**14. సాహిత్యనికి నోబెల్ బహుమతులు ఏ సంవత్సరం నుండీ ఇవ్వబడుతున్నాయి?**
ఎ. 1950 బి. 1925
సి. 1901 డి. 1895
Answer: 3

**15. భారతదేశపు మొట్ట మొదటి జంతుజనన నియంత్రణ (ABC)శిక్షణ కేంద్రాన్ని ఏ నగరంలో ప్రారంభించారు?**
ఎ. కాన్పూర్ బి. వారణాసి
సి. లక్నో డి. అలహాబాద్
Answer: 3



**N.Jagadeesh,**
**Content Writer**
**V. J. Study Circle**

# విద్య, ఉద్యోగ సమాచారం




**పదో తరగతి అర్హతతో వాలంటీర్ ఉద్యోగాలు..**

మేరా యువ భారత్ వాలంటీర్ నోటిఫికేషన్ ద్వారా సమాజ సేవ చేసేందుకు వాలంటీర్ల నియామకాలకు కేంద్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. సమాజం కోసం ఏదైనా చేయాలని, సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చిత్తూరులోని మేరా యువ భారత్ కార్యాలయంలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారు. పదో తరగతి అర్హతతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది. దరఖాస్తుదారుల వయసు 18 నుంచి 29 ఏళ్ల మధ్య ఉండాలి. ఈ ప్రకటన కింద మొత్తం 20 మందిని ఎంపిక చేస్తారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో అక్టోబర్ 15, 2025వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపికైన వారు వాలంటీరుగా ఏడాది కాలం పనిచేయాలి. వీరికి ప్రతి నెలకు రూ.5 వేల వరకు స్టైఫండ్ చెల్లిస్తారు.

**ఎస్‌బీఐలో ఉద్యోగాలు..**

దేశంలోని వివిధ బ్రాంచుల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఎస్‌బిఐ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను భర్తీ చేయనుంది. అభ్యర్థులు అక్టోబర్ 28, 2025వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

**పోస్టుల వివరాలు..**

మేనేజర్ పోస్టుల సంఖ్య: 6, డిప్యూటీ మేనేజర్ పోస్టుల సంఖ్య: 3,అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోస్టుల సంఖ్య: 1 ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు సంబంధిత విభాగంలో పీజీ, ఎంబీఏ,పీజీడీబీఎంలో ఉత్తీర్ణత, సంబంధిత పని అనుభవం ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి ఆగస్టు 8, 2025వ తేదీ నాటికి డిప్యూటీ మేనేజర్



పోస్టులకు 30 ఏళ్లు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోస్టులకు 35 నుంచి 45 ఏళ్లు, మేనేజర్ పోస్టులకు 24 నుంచి 36 ఏళ్లు ఉండాలి. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్షలేంకుడానే ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.64,820 నుంచి రూ.1,35,020 వరకు జీతంగా చెల్లిస్తారు.

**ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖలో 11 వేలకు పైగా ఉద్యోగాలు...**

ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ త్వరలో 11 వేలకు పైగా ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

**పోస్టుల వివరాలు...**

మొత్తం పోస్టుల్లో సివిల్ ఎస్సై పోస్టులు 315, సివిల్ కానిస్టేబుల్ పోస్టులు 3,580, రిజర్వ్ ఎస్సై పోస్టులు 96, ఏపీఎస్పీ పోస్టులు 2,520 లతో పాటు మరిన్ని ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు త్వరలో వెల్లడయ్యే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ ఫోర్స్‌ను పటిష్టం చేసేందుకు ఖాళీలను భర్తీ చేయాలని హోం శాఖ ముఖ్యకార్యదర్శికి డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా లేఖ రాశారు. వీటికి ప్రభుత్వం నుంచి త్వరలో అనుమతి మంజూరు అయ్యే అవకాశం ఉంది.

**వయోపరిమితి 42 ఏళ్లకు పెంపు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగుల గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 42 ఏళ్లకు పెంచింది. ఈ సడలింపు 2026 సెప్టెంబర్ 30 వరకు వర్తించనుంది. నాన్ యూనిఫాం సర్వీస్ పోస్టులకు ఈ వయోపరిమితి వర్తిస్తుంది.

**3,073 పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు**

ఢిల్లీ పోలీస్, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ లో.. సబ్–ఇన్‌స్పెక్టర్ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 3,073 సబ్–ఇన్‌స్పెక్టర్ పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన పురుషులు, మహిళలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణతపొందాలి. పురుషులు ఎత్తు 170 సెంటీమీటర్లు,



మహిళల ఎత్తు 165 సెంటీమీటర్లు తప్పనిసరిగా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2025 ఆగస్టు 1వ తేదీ నాటికి 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 16, 2025.
దరఖాస్తు ఫీజు చెల్లింపులకు చివరి తేదీ: అక్టోబర్ 17, 2025.
రాత పరీక్ష తేదీ: నవంబర్–డిసెంబర్, 2025లో నిర్వహిస్తారు.

# విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లో

**మహానంది, మేజర్‌న్యూస్ :** పాఠశాలలో చదివే విద్యార్థుల భవిష్యత్తు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంటుందని శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపురం ఆదర్శ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహించిన విజ్ఞాన సదస్సును సందర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని సందర్శించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే సామర్థ్యత ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. పిల్లలు చెడు మార్గం వైపు వెళ్లకుండా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుడ్డా

సన్మార్గంలో నడిచేలా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై పర్యవేక్షణ చేస్తూ వారి భవిష్యత్తుకు తోడ్పడాలని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని ప్రజలు సహకరించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెసి కెనల్ ఛైర్మెన్ బన్నూరు రామలింగా రెడ్డి, మండల ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని, టీడీపీ మండల కన్వీనర్ కంచెర్ల శివ, క్లస్టర్ ఇన్‌చార్జ్ నరాల చంద్రమౌలీశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ లాలమ్మ, గాజులపల్లె సర్పంచు అస్లాం బాషా, గోపవరం సొసైటి ఛైర్మెన్ ఉమామహేశ్వర్ రెడ్డి, నాయకులు ఉల్లి మధు, నాగభూపాల్ రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు మారెడ్డి రామయ్య, ప్రిన్సిపల్ లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు చేస్తూ అలరించారు. తల్లిదండ్రులకు క్రీడలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందుతుందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మెన్ మౌలానా ముస్తక్ అహమ్మద్ తెలిపారు. శుక్రవారం మండలంలోని ముసలిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మైనార్టీ కార్పోరేషన్ ఛైర్మెన్ మౌలానా ముస్తక్ అహమ్మద్ హాజరయ్యారు. సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ అలవరుచుకోవాలని అన్నారు. విద్య అభివృద్ధికి కార్పోరేషన్ ద్వారా తనవంతు కృషి అందజేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లింగస్వామి గౌడు, హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, షఫీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

**మండలంలో ఘనంగా ఆత్మీయ సమ్మేళనలు :** మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తహశీల్దార్ ఉమారాణి, గోకవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ


మాట్లాడుతున్న కార్పోరేషన్ ఛైర్మెన్ మౌలానా ముస్తక్ అహమ్మద్

మేరీలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ పాఠశాలల్లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి చింతామణి, మండల విద్యాధికారులు నాగరాజు, ఇనాయతుల్లా, పాఠశాల ఛైర్మెన్లు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో విద్యాసంస్థలో విప్లవాత్మక మార్పులు



మాట్లాడుతున్న వక్తలు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చి వ్యవస్థను మరింతగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం పనిచేస్తుందని టిటిడి బోర్డు మెంబర్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని హుస్సేనాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ మీటింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండలంలో ఓర్వకల్లు, లొద్దిపల్లె, ఉయ్యాలవాడ, నన్నూరు, మీదివేముల గ్రామాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న ఆయా పాఠశాలల్లో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ సమాజం మనకెంతో ఇచ్చిందని బడి ద్వారా రుణాన్ని తీర్చుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అలాగే ఓర్వకల్లులో జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో జిల్లా ఆరోగ్య కోఆర్డినేటర్ జడ్‌పిటిసి రంగనాథ్ గౌడ్, ఎంపిపి తిప్పన విద్యార్థులకు వారి సందేశాన్ని ఇచ్చారు. లొద్దిపల్లెలో సర్పంచ్ పుష్పమ్మ, నాయకులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఓంకార్ యాదవ్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ గోవర్ధనమ్మ, ఎంపిటిసి సభ్యులు, హెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే బంగారు భవిష్యత్తు – బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** ఉన్నత చదువులు చదవడం ద్వారానే బంగారు భవిష్యత్తు లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. పట్టణంలోని మంగళవారంపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారంనాడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సమావేశాన్ని ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బి.సి రాజారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ పట్టుదలతో విద్యను అభ్యశిస్తే సాధించలేనిది ఏమీ


రాజారెడ్డిని సత్కరిస్తున్న ఉపాధ్యాయ బృందం

ఉండదన్నారు. ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని వారు చదువులో ముందుండాలని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రులను ఉపాధ్యాయుల మధ్య మంచి అనుబంధం ఉండాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు ఉపయోగించుకొని మంచి విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సెల్‌ఫోన్‌లలో మంచి చెడు రెండూ ఉన్నాయని చాలా మంది మంచి కాకుండా చదువుకోసమే వాటిని ఉపయోగిస్తున్నారని అన్నారు. పిల్లల నడవడికను తల్లిదండ్రులు నిరంతరం గమనిస్తూ ఉండాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ఎంతో మంది ఐ.ఎ.ఎస్, ఐపిఎస్ వంటి కొలవులను సంపాదించి ఉన్నతస్థానాలకు చేరుకున్నారని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం బి.సి రాజారెడ్డి శాల్వతో సత్కరించారు.

## నేడు కాశిరెడ్డి నాయన ఆరాధనోత్సవం

**సంజామలమేజర్,న్యూస్ః** మండల పరిధిలోని ఆల్వకొండ క్రాస్ వద్దనున్న కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో శుక్రవారం 29వ ఆరాధన మహోత్సవాలు జరగనున్నాయి. ఉత్సవాలను నిర్వహించేందుకు నిర్వాహకులు సర్వం సిద్ధం చేశారు. ఆశ్రమాన్ని విద్యుత్ బల్బులతో సుందరంగా అలంకరించారు. ఎద్దుల రాతిదూలం పోటీలు, గార్ధబాల పోటీలు నిర్వహించనున్నారు. ఆశ్రమం ప్రాంగణంలో వెలిసిన ఆలయాల్లో కళశస్థాపన, సకల దేవతల హోమం, పూర్ణాహుతి, అభిషేకాలు తదితర కార్యక్రమాలు జరగనున్నాయి. పోచా శీలారెడ్డి, పోచా శంకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, పోచా వెంకట రామిరెడ్డి పర్యవేక్షణలో అధ్యాత్మిక ప్రవచనాలు, చింతామని నాటకం, చెక్క భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ ఆరాధనోత్సవాల్లో పోలీసు భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఉపాధ్యాయుల పట్ల ప్రేమ నమ్మకాన్ని పెంచే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి
### – రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మెన్

**ఆదోని, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయుల పట్ల ప్రేమ, నమ్మకాన్ని పెంచే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొడ్డ నగేరి హైస్కూలులో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ 3.0లో భాగంగా ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ, పిల్లల



మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప

భవిష్యత్తు అనేది చదువు నేర్పించే ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. పిల్లలకు ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ప్రేమ, నమ్మకాన్ని కలిగించే బాద్యత కూడ తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. అనంతరం ఆదోని జిల్లా కావాలని స్కూలు పిల్లలు నిర్వహిస్తున్న ర్యాలీకి ఆయన మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ శివప్ప, నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదద్రులు పాల్గొన్నారు.

# ఓఆర్‌ఆర్ నిర్మాణ ప్రాంతం పరిశీలన


అధికారులతో మాట్లాడుతున్న కమీషనర్

**కర్నూలు (కెఎంసి), మేజర్‌న్యూస్ :** నగర శివార్లలో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత మార్గాలను నగరపాలక సంస్థ కమీషనర్ పి విశ్వనాథ్ శుక్రవారం పరిశీలించారు. నగర ప్రగతి, అభివృద్ధికి ఓఆర్‌ఆర్ కీలకపాత్ర పోషిస్తుందని కమీషనర్ పేర్కొన్నారు. ప్రతిపాదనల ప్రకారం లక్ష్మీపురం బస్టాప్ నుండి కోడుమూరు రోడ్డు పెద్దపాడు సమీపం వరకు 200అడుగుల వెడల్పుతో 7.2కి.మీ, అలాగే పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుండి హైదరాబాద్ రహదారి ఎన్‌హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు 9.9కి.మీల మేర ఓఆర్‌ఆర్ అనుసంధానం చేయనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూరత్ హైవే మీదుగా వాహనాలు ప్రవహించకుండా కోడుమూరు రోడ్డు మార్గాన్ని ఉపయోగించేలా ప్రణాళిక రూపొందించామన్నారు. నగర భవిష్యత్తు రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ మార్గం అత్యత అనువుగా ఉంటుందని కమీషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ మహేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ సిపి బి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, డిఈఈ గిరిరాజ్, ఏఈ జనార్ధన్, బి ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధి
### – టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఇంచార్జీ గుడిసె కృష్ణమ్మ

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాల అభివృద్ధి జరుగుతుంద ని మాజీ టీడీపీ ఇంచార్జ్జి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండిగిరి గ్రామ ప్రాంత పరిధిలో ఉన్న పెరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆమె పాల్గొని లక్ష్మీదేవి, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు



స్టాళ్లను పరిశీలిస్తున్న గుడిసె కృష్ణమ్మ

వేసి పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తుందని ప్రతి ఒక్కరు చదువుకొని క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు విద్యార్థులు ఎదగాలని సూచించారు. విద్యార్థులకు నైతిక విలువలు, చదువుతోపాటు క్రమశిక్షణ నేర్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసినస్టాళ్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ టీచర్స్,స్కూలు విద్యార్థులు పెరెంట్స్, టీడీపీ లీడర్లు వి.ఎమ్ గోపాల్, సాధిక్ వలి, నాగరాజు, లక్ష్మి నారాయణ, భాస్కర్, చంద్ర, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మీ మంచి భవిష్యత్తు కోసం చదువే ఒక ఆయుధం
### – పోతులపాడు గ్రామ సర్పంచు పల్లె నిర్మలమ్మ

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడు బంగ్లా మండల పరిధిలోని పోతులపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ సమావేశం కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు పల్లె నిర్మలమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సర్పంచు నిర్మలమ్మ మాట్లాడుతూ మీ మంచి భవిష్యత్తు కోసం చదువే ఒక ఆయుధంగా చేసుకోవాలని అన్నారు. మంచి క్రమశిక్షణతో నడుచుకోవాలని అన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. టీడీపీ నాయకులు పల్లె శివానంద రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్న దృశ్యం

**తాటిపాడు గ్రామంలో ఘనంగా మెగా పేరెంట్స్ డే కార్యక్రమం :** మండల పరిధిలోని తాటిపాడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచు లక్ష్మీదేవి, గ్రామ టీడీపీ నాయకులు కృష్ణా రెడ్డి, లక్ష్మన్న గౌడు, మహబూబ్ బాషా, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సర్పంచు లక్ష్మీదేవి మాట్లాడుతూ గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ క్రమశిక్షణతో మెలగాలని అన్నారు. అనంతరం సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం | 06 డిసెంబరు 2025

# వేసవిలో ఎక్కడా త్రాగునీటి సమస్య రాకూడదు..!

**ః– సమ్మర్‌స్టోరేజ్, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను నింపాలి ః– కలెక్టర్ డా.ఏ సిరి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకూడదని, చేతిపంపులు, రక్షిత నీటి పథకాలు, పైప్‌లైన్ల లీకేజీలు తదితర నీటి సరఫరా వనరులకు ఈ నెల 20వ తేదీలోపు అవసరమైన మరమత్తులు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ సిరి అన్నారు. శుక్రవారం ఇరిగేషన్, హంద్రీనీవా ఎస్‌ఈలు, మున్సిపల్ కమీషనర్లు, డిపిఓ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తాగునీటి అంశంపై జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే ఇప్పుడే పూర్తి చేస్తే వేసవిలో నీటి సమస్య ఉండదన్నారు. సమ్మర్‌స్టోరేజ్, మైనర్ ఇరిగేషన్ ట్యాంకులను పూర్తిస్థాయిలో నింపాలని మైనర్ ఇరిగేషన్ ఎస్‌ఈని ఆదేశించారు. గ్రామ పంచాయతీల్లో చిన్న చిన్న సమస్యలుంటే పంచాయతీ నిధుల నుండి చేయించాలని డిపిఓను ఆదేశించారు. ఎక్కువ నిధులు అవసరమైన వాటికి ఎస్టిమేట్స్‌తో తనకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అలాగే సుంకేసుల రిజర్వాయర్ మరమత్తులు, దూదేకొండ హంద్రీనీవా ప్రధాన కాలువ గట్టు మట్టి కోత గురించి కలెక్టర్ ఇరిగేషన్ ఎస్‌ఈ, హంద్రీనీవా ఎస్‌ఈలతో ఆరా తీశారు. మరమత్తులు త్వరితగతిన పూర్తి కావాలని, ఎక్కడైనా కొంత మొత్తంతో పూర్తి చేయగలమనుకుంటే తగిన ప్రతిపాదనలు తనకు పంపాలన్నారు. సమస్య ఏర్పడినప్పుడు ఇలా చేసి ఉంటే బాగుండు అనే పరిస్థితి రాకూడదని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్, హెచ్‌ఎన్‌ఎస్ ఎస్‌ఈలు బాల చంద్రారెడ్డి, పాండురంగయ్య, డిపిఓ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

**-రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ**



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ

**గోనెగండ్ల, మేజర్ మ్యాన్ :** విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకత పెంచేందుకు వారి భవిష్యత్ కు బంగారు బాట వేసేందుకు గాను సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ పెరెంట్స్, టీచర్ల సమావేశం ఏర్పాటు చేశారని రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ మెగా పెరెంట్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.మండల కేంద్రమైన గోనెగండ్ల లోని మోడల్ స్కూల్‌లో జరుగుతున్న మెగా పెరెంట్స్కు రామకృష్ణ ముఖ్యఅధితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఎవృత్తి చేపట్టినా వారిని తీర్చి దిద్దేది మాత్రం ఉపాధ్యాయులే నని విద్యద్వారనే సామాజిక మార్పు సాధ్యం అవుతుందన్నారు. మన సీఎం దేశంలోనే మన రాష 0 విద్యలో ఉన్నత స్థానంలో ఉండేలా విజనరి ఆలోచనలతో విద్యావ్యవస్థను తీర్చి దిద్దుతున్నారని అన్నారు. విద్యార్థులకు డొక్క సీతమ్మ పేరుమీద మధ్యాహ్నభోజనం, సర్వేపల్లి రాధకృష్ణ పేరు మీద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసిందన్నారు. పాఠశాలకు వెలుతున్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం కిందరూ.13వేలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అలాగే ఎంపీడీవో మణిమంజరి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షహనా పర్విన్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గౌస్, మాజీ సర్పంచ్ రహంతుల్లా, ఉపాధ్యాయులు ప్రసంగిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు రమేష్ నాయుడు, జనసేన నాయకుడు గానుగ బాషా, టమోటా ఉసేని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**విద్యతోనే నైపుణ్యం సాధ్యం..బాలకృష్ణారెడ్డి డీడీవో :** విద్యతోనే పిల్లలలో నైపుణ్యం సాధించవచ్చునని ఆదోని డివిజన్ డెవలప్మెంట్ అధికారి బాలకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో ప్రాధమిక పాఠశాలలో పెరెంట్ సమావేశంకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిలలకు చదువుతో పాటు శారీరక మానసిక బావోద్వేగ బాపా సుజనాత్మకత నైపుణ్యాల అభివృద్ధి కూడా ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి అనంతశయన పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలి

**ః– మంత్రి టీజీ భరత్ ఇచ్చిన హామీ మేరకు రూముల నిర్మాణం చేస్తాం**

**ః– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులతో ప్రజందరు సుఖసంతోషాలతో జీవించాలని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని రాజ్‌విహార్ సమీపంలో వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఆల యంలో శివస్వాములు, అయ్యప్ప స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి రాజ్య సభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆద్వర్యంలో ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ గత 23ఏళ్లుగా నగరంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో క్రమం తప్పకుండా పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర మంత్రి, తన తనయుడు టీజీ భరత్ ఇచ్చిన హామీ మేరకు ఇక్కడ రూముల నిర్మాణం వంటి కార్యక్రమాలు నెరవేరుస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, మంత్రి టీజీ భరత్‌లు అందిస్తున్న సహాయ, సహకారాలు ఆనందంగా ఉందని చెప్పారు.



# బాలసదనంను సందర్శించిన జిల్లా కలెక్టర్



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని బాల సదనంను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ ఉన్న చంటి పిల్లలతో ప్రేమగా, ఆత్మీయతతో ముచ్చటించి వారి శుభాకాంక్షలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడి పిల్లల సంక్షేమంపై వివరాలు తెలుసుకుని అందిస్తున్న సదుపాయాలు నివాసం, విద్య, పోషక ఆహారంపై అధికారులు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితులు వారు పొందుతున్న సంరక్షణ, శుభ్రత పరిస్థితులను పరిశీలిస్తూ మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బాల సదనంలోని చిన్నారులతో కలెక్టర్ ఆప్యాయంగా పలకరించి వారి అవసరాలు, చిన్న కోరికలను తెలియజేసుకోవడంతో పాటు పిల్లలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలను కలెక్టర్ తిలకించారు. బాధ్యతతో చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అమృత్ పథకం క్రింద ఆర్ఫన్ చిల్డ్రన్ హోమ్ చంటి పిల్లలకు ఎన్టీఆర్ వైద్య సేవ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి, సంబంధిత అధికారులు ఉన్నారు.

# పాఠశాల భవనాలను ప్రారంభించిన మంత్రి బి.సి

**– కొండాపేట ప్రభుత్వ పాఠశాలలో మెగా పేరేంట్స్ ఆత్మీయ సమావేశం**


నూతన భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె కొండాపేట ప్రభుత్వ పాఠశాల నందు విద్యాశాఖ అధికారులు మెగా పేరెంట్స్ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన మంత్రి బిసికి విద్యాశాఖ అధికారులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఘనస్వాగతం పలికారు. గతంలో మంత్రి బి.సి పాఠశాలకు వచ్చినప్పుడు తరగతి గదులను ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. అందులో భాగంగా ఈరోజు భవన నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు వొత్తిడి లేని నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గత ప్రభుత్వంలో నాడు – నేడు అంటూ పెద్దపెద్ద మాటలు చెప్పిన నేతలు కొండాపేట ప్రభుత్వ పాఠశాలను భవన నిర్మాణ పనులను ప్రారంభించి మధ్యలో వదిలేశారని తెలిపారు. నాడు వైసీపీ వదిలేసిన పనులను పూర్తి చేసిన తరువాతనే పాఠశాలలో అడుగు పెడతానని నాడు విద్యార్థులకు మాట ఇచ్చానని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి భవన నిర్మాణం పూర్తి చేసి మళ్లీ పాఠశాలలోకి వచ్చానన్నారు. ఇవే కాక గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన అన్ని పనులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా భ్రస్టు పట్టించిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యార్థులకు మౌళికవసతుల కల్పనకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ సమర్ధవంతంగా పని చేస్తుందని అన్నారు.

# ఆదోని జిల్లా సాధించేందుకు ఏ త్యాగానికైనా సిద్ధం

**ః– వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి**


ఆదోని దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**కర్నూలు, మేజర్‌న్యూస్ ః** ఆదోని జిల్లా సాధించేందుకు ఏ త్యాగానికైనా సిద్ధమని వైకాపా రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఆదోని జిల్లా కావాలని ఆదోనిలో 20రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన సందర్శించి, దీక్షా శిబిరంలో ఉన్న ఆటో యూనియన్ సభ్యులకు పూలమాలలు వేసి, ఆదోని జేఏసి కమిటీకి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐదు నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరు కలిసి ఉద్యమబాట పడితే ఆదోని జిల్లా తప్పకుండా వస్తుందన్నారు. ప్రతిఒక్కరు జిల్లా కోసం స్పందించి పోరాడాలన్నారు. ఏదిఏమైనా 13జిల్లాలు ఉన్న మన రాష్ట్రాన్ని 26జిల్లాలు చేసిన ఘనత మాజీ సిఎం జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హలిగేర కేశం వెంకట రెడ్డి, మల్లికార్జున రెడ్డి, ఆస్పరి జడ్‌పిటిసి దొరబాబు, ఎంపిపి భర్త రామాంజనేయులు, వైస్ ఎంపిపి రాజన్నగౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటరెడ్డి, నాగిరెడ్డి, నారాయణరెడ్డి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల పట్ల గౌరవం, కృతజ్ఞత ప్రతి విద్యార్థిలోనూ పెరగాలి

**-శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్**

**-శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లో ఘనంగా ఫార్మర్స్ డే**






**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ స్కూల్ లో ఫార్మర్స్ డే ను శుక్రవారం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణమంతా



పచ్చదనం నిండిన 'గ్రీన్ మార్కెట్' వాతావరణంతో అందరి దృష్టినీ ఆకర్షించింది. విద్యార్థులు రైతుల వేషధారణలో పాల్గొని తాము పెంచినట్లు సజీవంగా చూపిస్తూ వివిధ రకాల కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేసి విక్రయించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లలు ఇలా వ్యవసాయ జీవనాన్ని ప్రతిబింబిస్తూ సంతను సృష్టించగా, తల్లిదండ్రులు కూడా ఉత్సాహంగా పాల్గొని పిల్లల దగ్గర కూరగాయలను కొనుగోలు చేస్తూ వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ సుధాకర్ , వారి సతీమణి హాజరై ప్రతి స్టాల్‌ను సందర్శించి, విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ వారివద్ద నుండే కూరగాయలు కొనుగోలు చేశారు. చిన్నారుల్లో కనిపించిన ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత అందరికీ కన్నులపండువగా అనిపించింది.ఫార్మర్స్ డే ముఖ్య ఉద్దేశ్యమనకు అన్నదాతలైన రైతులు ప్రతిరోజూ పడుతున్న కష్టాలు, వారి ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియజేయడం. దీనిలో భాగంగా విద్యార్థులు రైతుల జీవిత పర్యవసానాలు, విలువలు, కష్టాలను ప్రతిబింబించే స్కిట్లు, నృత్యాలు, ప్రసంగాలు ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ,"రైతు లేకపోతే జీవితం లేదు. రైతుల పట్ల గౌరవం, కృతజ్ఞత ప్రతి విద్యార్థిలోనూ పెరగాలి" అని ప్రత్యేకంగా పేర్కొన్నారు.కార్యక్రమం ఎంతో విజయవంతంగా ముగిసింది. పాఠశాల నిర్వహణ ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలుపగా, తల్లిదండ్రులు కూడా పాఠశాల నిర్వహణ ఇలాంటి అర్థవంతమైన మరియు విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ప్రశంసలు కురిపించారు.